నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
# పెద్దపల్లి
శనివారం 4 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 4, 2023
PEDDAPALLI
పేజీలు : 12
PAGES

## అడ్లూరి ఆగడాలు భరించలేకే బీఆర్ఎస్‌లోకి..

- విలేకరుల సమావేశంలో ఆవుల శ్రీనివాస్
- మంత్రి కొప్పుల గెలుపు కోసం కృషి చేస్తాం
- గులాబీ గూటికి గోపాల్‌రావుపేట, చామనపల్లి మాజీ సర్పంచులు

.. 9లో



ధర్మారం: రాష్ట్ర మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్

# బీడీ కార్మికులందరికీ పింఛన్

..వివరాలు 2లో

కోరుట్ల: ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన అశేష జనవాహిని, అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, నమస్కరిస్తున్న కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్





- వచ్చే మార్చి నుంచే ₹3016 ఇస్తాం..
- ఆ తర్వాత ఐదు వేలకు పెంచుతాం
- దేశంలో బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే
- దుబ్బాకలో బీడీ, చేనేత కార్మికుల ఇండ్లలోనే ఉండి చదువుకున్నా
- మీ కష్టాలు కన్నీళ్లు చూసినా
- అందుకే అడగకున్నా పథకాలు తెచ్చా
- నేతన్నల సంక్షేమంపై మరింత దృష్టి
- పుట్టిన గడ్డకు సేవచేసేందుకు వచ్చిన డాక్టర్ సంజయ్‌ని ఆశీర్వదించండి
- కోరుట్లలో ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

'బీడీ, చేనేత కార్మికుల కష్టాలు, కన్నీళ్లు తెలుసు. నేను విద్యార్థిగా ఉన్న టైంలో చేనేత, బీడీ కార్మికుల ఇంట్లో కిరాయికి ఉండి చదువుకున్న. వాళ్ల బాధలు కండ్లారా చూసిన. అందుకే ఎవరూ అడగకున్నా నాకు నేనే బీడీ కార్మికులకు పెన్షన్ ఇచ్చిన. ఇప్పుడు ప్రతి నెలా ₹2016 ఇస్తున్న. దేశంలో బీడీ కార్మికులు ఉన్న 19 రాష్ట్రాల్లో పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే. అయితే వస్తున్న విజ్ఞప్తుల మేరకు ప్రావిడెంట్ ఫండ్‌తో సంబంధం లేకుండా బీడీ కార్మికులందరికీ జీవనభృతి ఇస్తం. వచ్చే మార్చి నుంచి ₹3016 అందిస్తం. ఆ తర్వాత ₹5వేలకు పెంచుతం' అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. శుక్రవారం కోరుట్లలో నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరై, ప్రసంగించారు. నేతన్న సంక్షేమంపైనా మరింత దృష్టి పెడతామని, మరింత బడ్జెట్‌ను కేటాయించుకొని సిరిసిల్ల మాదిరి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. పుట్టిన గడ్డకు సేవ చేయాలనే ఉద్దేశంతో వచ్చిన కల్వకుంట్ల సంజయ్‌ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

- జగిత్యాల, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ)

## కాంగ్రెస్‌ది మోసం.. బీఆర్ఎస్‌ది సంక్షేమం

- హస్తం పార్టీకి ఓటేస్తే మన బతుకులు ఆగమే
- ప్రగతి కొనసాగాలంటే కారుకు ఓటేయాలి
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- అంతర్గాం మండలంలో ప్రజాఅంకిత యాత్ర

.. 12లో



అంతర్గాం : రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చందర్‌కు మంగళహారతితో స్వాగతం పలుకుతున్న మహిళలు



పెద్దపల్లి రూరల్: నిమ్మపల్లిలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న దాసరి మనోహర్‌రెడ్డి

## హస్తంపార్టీకి ఓటేస్తే అధోగతే

- బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే ప్రగతి • ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటేయండి
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- నిమ్మపల్లిలో ముమ్మర ప్రచారం

.. 12లో

## గెలిపిస్తే రుణం తీర్చుకుంటా

- ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటా • కాంగ్రెస్‌ను నమ్మి కష్టాలు తెచ్చుకోవద్దు • కారుకు ఓటేస్తే మరింత ప్రగతి
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- పట్టణంలో ముమ్మర ప్రచారం

.. 12లో



మంథని: రావుల చెరువుకట్టలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్